GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

MEDIA

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 275 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 26-05-2024 | పేజీలు : 3

ఐదు విడతల పోలింగ్ పర్సంటేజ్‌పై ఈసీ ప్రకటన

- తెలుగు రాష్ట్రాలలో అత్యధిక శాతం పోలింగ్

టిమీడియా, మే 25,ఢిల్లీ:: దేశంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం ఏడు దశల్లో ఈ సారి లోక్ సభ ఎన్నికలు జరగనుండగా.. ఇప్పటి వరకు విజయవంతంగా ఐదు దశలు కంప్లీట్ అయ్యాయి. ఇవాళ (శనివారం) సిక్స్త్ ఫేజ్ ఎలక్షన్స్ జరుగుతున్నాయి. ఆరో విడతలో భాగంగా దేశంలోని 6 రాష్ట్రాలు 2 కేంద్ర పాలిత ప్రాంతల్లోని 58 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు కంప్లీట్ అయిన ఐదు దశల ఎన్నికల పోలింగ్ పర్సంటేజ్‌పై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ప్రకటన చేసింది. మొదటి విడతలో 66.41 శాతం, రెండో విడతలో 66.71 శాతం, మూడో విడతలో 65.68 శాతం, నాలుగో విడతలో 69.16 శాతం, ఐదో విడతలో 62. 20 శాతం పోలింగ్ పర్సంటేజ్ నమోదు అయినట్లు అధికారికంగా ఈసీ వెల్లడించింది. ఇప్పటి వరకు పూర్తి అయిన ఐదు దశల్లో రెండు తెలుగు రాష్ట్రాల లోక్ సభ ఎన్నికలు జరిగిన ఫోర్త్ ఫేజ్‌లో అత్యధిక శాతం పోలింగ్ పర్సంటేజ్ నమోదు కాగా.. ఐదో విడతలో అత్యల్పంగా పోలింగ్ శాతం నమోదు అయినట్లు పేర్కొంది. చివరి విడత పోలింగ్ జూన్ 1న జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

ముగిసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ప్రచారం

-నువ్వా నేనా అన్నట్టుగా పోటి

-గెలుపే లక్ష్యంగామూడు పార్టి ల వ్యుహాలు

టి మీడియా,మే 25, హైదరాబాద్: పరువు..ప్రతిష్ట.. పరీక్ష. రెఫరెండం కాకపోయినా సరే వరంగల్- నల్లగొండ- ఖమ్మం గ్రాడ్యూయేట్ ఎమ్ ఎల్ సి ఎన్నిక ప్రధాన పార్టీలకు ప్రతిష్టగా మారింది. పవర్‌కు తగ్గట్టుగా హిట్ కొట్టాలని కాంగ్రెస్, సిట్టింగ్ సీటును చేజిక్కించుకోని కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టాలని బీఆర్ఎస్, ఫ్యూచర్ పాలిటిక్స్‌కు నిచ్చెనగా పెద్దలసభలో పాగా వేయాలని మూడు పార్టీలు వ్యూహాలుకుపదును పెట్టాయి. ఈసారి గెలుపే లక్ష్యంగా బీజేపీ ముమ్మర ప్రచారం నిర్వహించింది. మొత్తం 50 మంది పోటీలో ఉన్నప్పటికీ.. ప్రధానంగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యే పోటీ నెలకొంది.పట్టభద్రులను ఆకట్టుకునేందుకు ఆత్మీయ సమ్మేళనాలు, సభలు నిర్వహిస్తూ అభ్యర్థులు ప్రచారాన్ని చేసారు .ఈసారి ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతో.. బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ప్రచారంచేసారు .మార్పు నినాదంతో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్..పార్లమెంట్ సహా ఎమ్ ఎల్ సి ఎన్నికపై తన మార్క్‌ను చాటాలని ఉవ్విలూరుతోంది. అందుకే వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రులను ప్రసన్నం చేసుకునేందుకు ఏకంగా ఆరుగురు మంత్రులను సైతం రంగంలోకి దించింది. జోరుగా ప్రచారం నిర్వహిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల తరహాలో ఈ ఎమ్ ఎల్ సి ఎన్నికల్లో కూడా పట్టభద్రులు కాంగ్రెస్ వైపే వున్నారని చాటుకునేలా వ్యూహాలకు పదను పెడుతోంది కాంగ్రెస్. చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను గెలిపించేందుకు కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతోంది ఎమ్ ఎల్ సి ఎన్నికను గెలవడం కాంగ్రెస్‌కు ఎంత ఆవశ్యకమో..బీఆర్ఎస్‌కు కూడా అంతే. అసలు ఈ ఎన్నిక వచ్చిందే పల్లా రాజేశ్వరరెడ్డి రాజీనామాతో. సో.. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం బీఆర్ఎస్‌కు ప్రెస్టేజీ ఇష్యుగా మారింది. కేటీఆర్, హరీష్‌రావు సహా ఆ పార్టీ ముఖ్య నేతలంతా ఈ ఎన్నికపై దృష్టి సారించారు. రేవంత్ సర్కార్ ఆరు గ్యారెంటీల హామీల అమలులో విఫలమైందని..ప్రశ్నించే అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డికి ఓటెయ్యాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారంచేసారు. .మొత్తానికి ఎవరి వ్యూహాలు వాళ్లకున్నాయి. పెద్దల సభలో పై చేయి సాధించాలని వ్యూహాలు పన్నుతున్నారు. ఈ ఎన్నికలు పార్టీలకు ప్రతిష్టాత్మకం అయ్యాయి. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం ఏడు దశల్లో ఈ సారి లోక్ సభ ఎన్నికలు జరగనుండగా.. ఇప్పటి వరకు విజయవంతంగా ఐదు దశలు కంప్లీట్ అయ్యాయి. ఇవాళ (శనివారం) సిక్స్త్ ఫేజ్ ఎలక్షన్స్ జరుగుతున్నాయి. ఆరో విడతలో భాగంగా దేశంలోని 6 రాష్ట్రాలు 2 కేంద్ర పాలిత ప్రాంతల్లోని 58 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు కంప్లీట్ అయిన ఐదు దశల ఎన్నికల పోలింగ్ పర్సంటేజ్‌పై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ప్రకటన చేసింది. మొదటి విడతలో 66.41 శాతం, రెండో విడతలో 66.71 శాతం, మూడో విడతలో 65.68 శాతం, నాలుగో విడతలో 69.16 శాతం, ఐదో విడతలో 62. 20 శాతం పోలింగ్ పర్సంటేజ్ నమోదు అయినట్లు అధికారికంగా ఈసీ వెల్లడించింది. ఇప్పటి వరకు పూర్తి అయిన ఐదు దశల్లో రెండు తెలుగు రాష్ట్రాల లోక్ సభ ఎన్నికలు జరిగిన ఫోర్త్ ఫేజ్‌లో అత్యధిక శాతం పోలింగ్ పర్సంటేజ్ నమోదు కాగా.. ఐదో విడతలో అత్యల్పంగా పోలింగ్ శాతం నమోదు అయినట్లు పేర్కొంది. చివరి విడత పోలింగ్ జూన్ 1న జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

టిమీడియా, మే 25,ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఆరో దశ పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ స్థానాలకు శనివారం (మే25) పోలింగ్ జరిగింది ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. అయితే తొలి గంటల్లో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసి తమ బాధ్యతను నెరవేర్చాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు.దేశ రాజధాని ఢిల్లీలోని ఒక పోలింగ్ కేంద్రంలో దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తన ఓటు వేశారు. రాష్ట్రపతి భవన్ సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పింక్ బూత్‌కు వెళ్లి ఓటు వేశారు. రాష్ట్రపతి అయిన తర్వాత ద్రౌపదీ ముర్ము తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేశారు. ఇక ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ఆయన సతీమణి సుదేశ్ క్యూలైన్‌లో నిల్చుని ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తొలి గంటల్లో ఓటేశారు. అలాగే, పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఉదయం 7 గంటలకు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ బూత్‌లో ఓటు వేసిన తొలి వ్యక్తి ఈయనే

తొలి గంటలో..
ఓటేసిన ప్రముఖులు..

-రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, జైశంకర్,

కావడంతో అధికారులు ఆయనకు సర్టిఫికేట్ కూడా ఇచ్చారు. ఆ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ఎక్స్(ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు.ఒక గాంధీ కుటుంబం శనివారం ఢిల్లీలో ఓటు వేసింది. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలు న్యూఢిల్లీ స్థానంలోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం రాహుల్ గాంధీ కూడా తల్లి సోనియా గాంధీతో సెల్ఫీ దిగి పంచుకున్నారు. ప్రియాంక కుమార్తె మిరయా, కుమారుడు రేహాన్ వాద్రా క్యూలైన్‌లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సోనియా, రాహుల్, ప్రియాంక ఓటు వేసిన స్థానం నుంచి ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరూ లేరు. ఆప్‌తో పొత్తు కారణంగా ఈసారి న్యూఢిల్లీ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెట్టలేదు. అక్కడ ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి సోమనాథ్ భారతి బరిలో ఉన్నారు. ఇక్కడ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బన్సూరి స్వరాజ్ బరిలో ఉన్నారు. ఇక ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తన కుటుంబంతో ఓటు వేశారు.ఇక, మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ తూర్పు ఢిల్లీ నియోజకవర్గంలో ఓటు వేశారు. తూర్పు ఢిల్లీ బీజేపీ అభ్యర్థి బన్సూరీ స్వరాజ్, ఆమె తండ్రి కౌశల్ స్వరాజ్ కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ దంపతులు, పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్ కుటుంబసభ్యులు, ఢిల్లీ మంత్రులు సౌరభ్ భరద్వాజ్, ఆతిశీ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, మాజీ ఎన్నికల ప్రధానాధికారి సుశీల్ చంద్ర తదితరులు తొలి గంటల్లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఆరో విడతలో భాగంగా దేశవ్యాప్తంగా 58 నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా దేశరాజధానిలో మొత్తం 7 స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు%×% అలయెన్స్‌లో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ 4, కాంగ్రెస్ 3 స్థానాల్లో అభ్యర్థులను బరిలో దింపాయి. అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులు నుంచి గట్టి ఎదురవుతోంది.

మంత్రివర్గం నుంచి సీతక్క తొలిగింపు..?
పీసీసీ చీఫ్ గా పగ్గాలు

టిమీడియా, మే 25, హైదరాబాద్ : జూన్ 4న ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. పలు కీలక నిర్ణయాల దిశగా సీఎం రేవంత్ అడుగులు వేస్తున్నారు. పార్టీ, పాలనా పరంగా ఆసక్తి నిర్ణయాలు వెలువడే అవకాశం కనిపిస్తోంది. పీసీసీ చీఫ్..సీఎంగా రేవంత్ ఇప్పటి వరకు కొనసాగుతున్నారు. ఇక..ఎన్నికలు పూర్తి కావటంతో పూర్తిగా పాలనకు పరిమితం కావాలని భావిస్తున్నారు. ఈ దశలో తెలంగాణ కొత్త పీసీసీ చీఫ్ నియామకం పైన కసరత్తు మొదలైంది. నూతన పీసీసీ చీఫ్ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ..ప్రభుత్వంలో రేవంత్ మార్క్ నిర్ణయాలు అమలు అవుతున్నాయి. రేవంత్ కు ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన పార్టీ హైకమాండ్ సీఎం అభిప్రాయాలకు ఆమోదం తెలుపుతోంది. రేవంత్ సీఎం అయిన తరువాత పీసీసీ చీఫ్ గా మరొకరికి అవకాశం ఇవ్వాలనే ప్రతిపాదన పైన చర్చ జరిగింది. అయితే, పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యే వరకూ పీసీసీ చీఫ్ పదవిలోనూ కొనసాగాలని పార్టీ నాయకత్వం రేవంత్ కు నిర్దేశించింది. ఇప్పుడు ఎన్నికలు పూర్తి కావటంతో నూతన పీసీసీ చీఫ్ పదవి ఎంపిక పైన కసరత్తు మొదలైంది. రేవంత్ ను సీఎంగా చేసే సమయంలో భట్టికి డిప్యూటీ సీఎం తో పాటుగా పీసీసీ చీఫ్ పదవి పైన హామీ లభించినట్లు ప్రచారం జరిగింది. కానీ, ఇప్పుడు రేవంత్ కేబినెట్ మొత్తం కలిసి కట్టుగా పని చేస్తోంది. ఇక..పీసీసీ చీఫ్ పదవి ఖరారులోనూ రేవంత్ మాటకే అధినాయకత్వం ఆమోదం తెలపనుంది. అందులో భాగంగా పీసీసీ పదవి కోసం సీనియర్ నేతలు జగ్గారెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, మధుయాష్కీలు పీసీసీ కోసం ప్రయత్నిస్తున్నారు. కానీ, అనూహ్యంగా రేవంత్ ఛాయిస్ గా మంత్రి సీతక్క పేరు తెర మీదకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. గిరిజన మహిళకు పీసీసీ పగ్గాలు అప్పగించటం ద్వారా సానుకూలత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పీసీసీ పదవి కోసం పోటీ పడుతున్న నేతలు సైతం సీతక్కను ఎంపిక చేస్తూ సహకారం అందిస్తారని భావిస్తున్నారు. సీతక్క పైన పార్టీలో అందరికి సదభిప్రాయం ఉంది. పార్టీ కోసం కష్టపడి పని చేస్తారనే నమ్మకంతో పాటుగా రేవంత్ కు నమ్మినబంటుగా పేరుంది.దీంతో..ఇతరుల నుంచి అభ్యంతరం రాకుండా సీతక్కను మంత్రి పదవి నుంచి తొలిగించి పీసీసీ చీఫ్ బాధ్యతలు కేటాయిస్తారని పార్టీలో ప్రచారం సాగుతోంది. అయితే, మంత్రిగా కొనసాగుతూనే పీసీసీ చీఫ్ పదవి అప్పగించేలా మరో వాదన కూడా వినిపిస్తోంది. అయితే, ఎన్నికల ఫలితాల తరువాత ముందుగా పీసీసీ చీఫ్ నియామకం..ఆ వెంటనే మంత్రివర్గ విస్తరణ..నామినేటెడ్ పదవుల భర్తీ దిశగా వరుస నిర్ణయాలు ఉంటాయని సమాచారం. అయితే, సీతక్క ఎంపిక పైన పార్టీ హైకమాండ్ ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యులతో చర్చించి..ఏకాభిప్రాయంతో నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది. సీతక్క కే పార్టీ పగ్గాలు అప్పగిస్తే..తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన తొలి గిరిజన మహిళా గుర్తింపు పొందనున్నారు.

హాట్ సీటులో రెబల్ ఎఫెక్ట్..

గెలవబోతున్నానని ఇండిపెండెంట్ అభ్యర్థి ధీమా

-ఏ పార్టీపై ప్ర భావమన్న ఉత్కంఠ

టిమీడియా, మే 25,విజయనగరం :అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల వారీగా ఓట్ల లెక్కలు వేస్తున్నారు. ఎవరికి వారే తాము గెలుస్తామంటే.. తామే గెలుస్తామంటూ ధీమాగా ఉన్నారు. అయితే ఉత్తరాంధ్రలోనే ఆ కీలక నియోజకవర్గంలో మాత్రం ప్రధాన పార్టీలతో పాటు నేను కూడా గెలవబోతున్నానని ఇండిపెండెంట్ అభ్యర్థి ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆ ఇండిపెండెంట్ అభ్యర్థి ఎఫెక్ట్ ఎవరి మీద పడబోతుందో అని ప్రధాన పార్టీల్లో గుబులు రేపుతుంది. స్వతంత్ర అభ్యర్థి వల్ల మాకు నష్టం లేదంటే మాకు నష్టం లేదంటూ ప్రధాన పార్టీలు రెండు ఎవరి లెక్కలు వాళ్లు వేస్తున్నారు. ఇంతకీ అసలు టిడిపి రెబల్ అభ్యర్థి పోటీ ఎలా ఉండబోతుంది? ఆమె లెక్క పక్కా అవుతుందా? లేక ఆమె పోటీ నామ మాత్రమేనా? ఆమె పోటీ ఎవరికి చేటు? అసలు లెక్కలు ఏంటి? అన్న చర్చ జోరుగా సాగుతుంది.విజయనగరం జిల్లాలో కీలకమైన విజయనగరం నియోజకవర్గాన్ని దక్కించుకునేందుకు రాజకీయపార్టీలు ఎవరికి వారే సర్వశక్తులు ఒడ్డుతుంటారు. ఈ నేపథ్యంలోనే ఈ సారి కూడా ఇక్కడ ఎన్నికలు ఉత్కంఠగా సాగాయి. అయితే ఎప్పుడూ టిడిపి, వైసిపి అభ్యర్థులు మాత్రమే ఎన్నికల పోటీలో ఉంటే ఈ సారి మాత్రం టిడిపిలో టిక్కెట్ దక్కని మాజీ ఎమ్మెల్యే మీసాల గీత స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగారు. దీంతో ఈ ఎన్నికలు త్రిముఖంగా మారాయి. దీంతో ప్రధానంగా టిడిపి రెబల్ అభ్యర్థి మీసాల గీతకు ఎన్ని ఓట్లు పడుతాయి? ఆమెకు పడే ఓట్లు టిడిపి వా? వైసిపి వా? ఆమెకు పడే ఓట్లు వల్ల ఎవరికి నష్టం? ఇవే లెక్కలు సర్వత్రా ఉత్కంఠగా మారింది. ఇక్కడ గజపతిరాజుల వారసులైన పూసపాటి అశోక్ గజపతి రాజు ఈ నియోజకవర్గానికి టిడిపి తరపున సుధీర్ఘంగా నాయకత్వం వహిస్తూ వచ్చారు.. అయితే గత 2019లో అశోక్ గజపతి రాజు ఎంపిగా పోటీచేయడంతో ఆయన కుమార్తె అదితి గజపతిరాజుఎమ్మెల్యేటిక్కెట్దక్కించుకున్నారు. అలా గత 2019 ఎన్నికలు, ఆ తరువాత ప్రస్తుత 2024 ఎన్నికల్లో ఈయన కుమార్తె అదితి గజపతి రాజు టిక్కెట్ దక్కించుకున్నారు. అయితే 2019లో అదితి గజపతి రాజు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి మొదటి సారి ఓటమి పాలవ్వగా ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఎన్నికల్లో గట్టిగానే కష్టపడ్డారు. అయితే ఈ నియోజకవర్గ టిడిపి నుండి మాజీ ఎమ్మెల్యే మీసాల గీత కూడా టిడిపి టిక్కెట్?పై ఆశలు పెట్టుకున్నారు.2014 ఎన్నికల్లో టిడిపి నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన గీత రాజకీయ సమీకరణాల నేపథ్యంలో 2019 ఎన్నికల్లో టిడిపి టిక్కెట్ ఇవ్వకపోవడంతో ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఈమె కూడా ఇక్కడ ప్రత్యేక టిడిపి కార్యాలయం పెట్టుకొని టిడిపి యాక్టివిటీస్ చేస్తూ వచ్చారు. గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కని గీత ఈ ఎన్నికల్లో అయినా సరే విజయనగరం లేదా మరో చోట నుండి అయినా సరే టిక్కెట్ ఇవ్వాలని అడిగారు గీత. అయితే ప్రస్తుత ఎన్నికల్లో కూడా టిక్కెట్ దక్కకపోవడంతో మనస్తాపం చెందిన గీత స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. మీసాల గీతను బుజ్జగించేందుకు పలువురు పార్టిపెద్దలు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో టిడిపి నుండి ఒకరు పోటీ చేస్తే, టిడిపి రెబల్ అభ్యర్థిగా మరొకరు బరిలోకి దిగారు. ఇక అధికార వైసిపి నుండి కోలగట్ల వీరభద్రస్వామి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.. కోలగట్ల స్థానికంగా బలమైన నేత.. రెండు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎమ్మెల్సీగా పనిచేసిన కోలగట్ల ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్ గా ఉన్నారు.

స్మార్ట్ కార్డ్ తరహాలో...
కొత్త రేషన్ కార్డులు..

-తెలంగాణ ప్రభుత్వం కసరత్తు ...?

టిమీడియా, మే 25,హైదరాబాద్: తెలంగాణ స్టేట్ కోడ్‌ను టీఎస్ నుంచి టీజీగా మార్చిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇప్పుడు ఆహార భద్రత కార్డుల డిజైన్‌ను మార్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పాత రేషన్ కార్డుల స్థానంలో.. 'టీజీ' ప్రింట్‌తో కొత్తగా స్మార్ట్ కార్డులు జారీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. కొత్త రేషన్ కార్డులు సరికొత్తగా బార్ కోడ్‌తో.. ఈజీ యాక్సెస్ చేసేలా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కొత్త కార్డు స్వరూపంపై అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు ఆరు నెలలు కావొస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనా పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, స్క్రూటినీ కూడా పూర్తి చేశారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ గడువు పూర్తి కాగానే కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతమున్న రేషన్ కార్డుల రూపం మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటి స్థానంలో కొత్తవి జారీ చేయాలని నిర్ణయించింది. ఇటీవల ఆరోగ్యశ్రీ కార్డు పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి పది లక్షలకు పెంచారు. దీంతో పాత ఆరోగ్యశ్రీ కార్డుల స్థానంలో కొత్తవి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 లక్షల ఆహార భద్రత కార్డులు ఉన్నాయి. కొత్తగా మంజూరు చేసే రేషన్ కార్డు రూపం పూర్తిగా మార్చాలనే ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. కొత్త కార్డులో ఎలాంటి వివరాలు పొందుపరచాలి అనే అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు.

కాకరేపుతున్న పోలీసుల నోటీసులు..

- రేవ్ పార్టీ డ్రగ్స్ కేసు టాలీవుడ్ ఇండస్ట్రీలో అలజడి మొదలు

-సీరియస్‌గా గమనిస్తున్న రాష్ట్ర పోలీసులు

టి మీడియా,మే 25, హైదరాబాద్: బెంగళూరు రేవ్ పార్టీ డ్రగ్స్ కేసు టాలీవుడ్‌లో అలజడి రేపుతుంది. ఇప్పటికే డ్రగ్స్ సేవిస్తూ పట్టుబడ్డ 86 మందిలో అత్యధికంగా తెలుగు వారే ఉండటం, అందులోను సినిమా ఇండస్ట్రీ వారు ఎక్కువగా ఉండటంతో సాధారణంగానే ఈ కేసుపై ఇండస్ట్రీ సైతం కన్నేసి ఉంచింది. అయితే ఈసారి ఇండస్ట్రీ డ్రగ్స్ లింకులు బెంగళూరు వరకు వెళ్ళాయని అనుమానిస్తున్నారు. రాష్ట్ర పోలీసులు కూడా బెంగుళూరు పార్టీని చాలా సీరియస్‌గా గమనిస్తున్నారు.బెంగళూరు రేవ్ పార్టీ వ్యవహారంలో పోలీసుల నెక్స్ట్ స్టెప్ చాలా కీలకంగా మారనుంది. సాధారణంగా మన దగ్గర డ్రగ్స్ కేసులలో ఎవరైనా డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే వారిని బాధితులుగా మాత్రమే పరిగణిస్తారు. కానీ బెంగళూరు లాంటి రాష్ట్రాల్లో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన సినిమా తారలను ఆ రాష్ట్ర పోలీసులు గతంలో ఎన్నోసార్లు అరెస్టులు చేసిన దాకాలు కూడా ఉన్నాయి. మరి బెంగళూరు ఫామ్ హౌస్ కేసులో పోలీసులు ఎలా ముందుకు వెళ్తారో చూడాల్సి ఉంది.తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలన కోసం ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుంది. ఇండస్ట్రీ పేర్లు ఎప్పుడు తెరమీదకి వచ్చినా, వారికి కేవలం నోటీసుల వరకు మాత్రమే విచారణ పరిమితం అవుతుంది. డ్రగ్స్ కేసులలో చట్టంలో ఉన్న కొన్ని లొసుగులు కూడా నిందితులకు సానుకూలంగా మారుతున్నాయి. డ్రగ్స్ కేసులలో శిక్ష పడటం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. కానీ డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అటు ప్రభుత్వం కానీ ఇటు పోలీసులు కానీ అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇండస్ట్రీ పేరు వచ్చిన ప్రతిసారీ తూతూ మంత్రంగా జరిగే విచారణలు కాకుండా చాలా

పగడ్బందీగా చర్యలు చేపట్టాల్సిందే..!ఇండస్ట్రీకి డ్రగ్స్ కొత్త కాకపోయినప్పటికీ, మన ఇండస్ట్రీ పరువును పక్క రాష్ట్రాల్లో తీయడం ఒకరకంగా ఇండస్ట్రీకి పెద్ద మచ్చ లాంటిదే. మన రాష్ట్రంలో డ్రగ్స్ కేసులలో సినీ తారలు ఇరుక్కున్నప్పుడు ఉండే హడావిడి ఆ తర్వాత కనిపించదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీలో సినీ తారలు దొరికిన వారి శాంపుల్స్ సేకరణ, ఆ తర్వాత పాజిటివ్ వస్తే నోటీసులు, మళ్లీ విచారణ పేరుతో కాలయాపన తప్పా, ఇప్పటివరకు డ్రగ్స్ తీసుకున్నట్టు కోర్ట్‌లలో రుజువు చేయలేకపోయారన్న అపవాదు ఉంది. 2017 టాలీవుడ్ డ్రగ్స్ కేస్ తో పాటు గుడి మల్కాపూర్ డ్రగ్స్ కేస్ ఆ తర్వాత వచ్చిన రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేస్, ఈ విధంగా పలు కేసుల్లో సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన తారల పేర్లు బయట పడుతూ వచ్చాయి. కానీ ఇన్ని కేసుల్లో ఒక్క సినీ సెలబ్రిటీ కూడా జైలు పాలైన సందర్భాలు లేవన్న వాదనలు వినిపిస్తున్నాయి.అయితే ఇప్పుడు కేసు నమోదు అయింది బెంగళూరులో కాబట్టి ఒకసారిగా సినీ ఇండస్ట్రీ కూడా అలర్ట్ అయింది.. బెంగళూరు పోలీసులు నటి హేమతో పాటు ఇండస్ట్రీకి సంబంధించిన మరికొందరికి నోటీసులు ఇవ్వనున్నారు. నోటీసులు అందుకున్న వారు తప్పనిసరిగా బెంగళూరుకు వెళ్లి పోలీస్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇదే ఇండస్ట్రీ వర్గలో హాట్ టాపిక్ గా మారింది. ఒకవేళ హేమ పోలీసుల విచారణ హాజరైతే, ఆమె ఎలాంటి విషయాలు బయటపెడుతుందనే దానిపై జోరుగా చర్చించుకుంటున్నారు. ఎందుకంటే ఇండస్ట్రీలో పార్టీ కల్చర్ వెరీ కామన్. అయితే కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొందరికి పార్టీల్లో డ్రగ్స్ అలవాటు అవుతుంటుంది. మరి హేమా వ్యవహారంలో ఎవరు ఆమెకు డ్రగ్స్ అలవాటు చేశారు..? ఎప్పటి నుండి డ్రగ్స్ తీసుకుంటుంది..? ఈమె బ్యాచ్ లో ఉన్నది ఎవరు..? ఇలా అనేక విషయాలను బెంగుళూరు పోలీసులు కూపీ లాగనున్నట్లు తెలుస్తోంది. దీంతో హేమ విచారణపై ఫోకస్ పెట్టారట పలువురు కన్స్యూమర్లు.బెంగళూరు రేవ్ పార్టీ వ్యవహారంపై తెలంగాణ నార్కోటిక్ పోలీసులు సైతం దృష్టి సారించారు. సాధారణంగా తెలంగాణలో నార్కోటిక్ ఎన్‌పోర్స్‌మెంట్ వింగ్ ఏర్పడిన తర్వాత ఎక్కడ డ్రగ్స్ మూలాలు దొరికినా, వెంటనే వాటిని ధ్వంసం చేస్తున్నారు. ఈ తరుణంలో బెంగళూరు రేవ్ పార్టీలోనూ ఎక్కడినుండి డ్రగ్స్ ఆ పార్టీకి వెళ్లాయి అనే వ్యవహారంలో హైదరాబాద్ న్నార్కోటిక్ పోలీసులు సైతం దృష్టిసారించారు.. అందులోనూ ఈ పార్టీలో దొరికింది తెలుగు వారు ఎక్కువగా ఉండటంతో వారి వివరాలను సైతం నార్కోటిక్ పోలీసులు సేకరిస్తున్నారు. నార్కోటిక్ పోలీసుల సమన్వయంతో ఎక్కడికక్కడ తెలంగాణ వ్యాప్తంగా డ్రగ్స్‌ను కొంతైనా నిర్మూలించగలిగారు.ముఖ్యంగా హైదరాబాద్ మహానగరం శివార్లలో ఉన్న ఫాంహౌజ్‌ల్లో నిరంతరం నార్కోటిక్ పోలీసుల తోపాటు లోకల్ పోలీసుల నిఘా ఉంటుంది. ఈ చర్య కారణంగానే హైదరాబాద్‌ను కాదని బెంగళూరుకు వెళ్లి మరి పార్టీ చేసుకున్నారు ప్రముఖులు. పార్టీ బెంగళూరులో జరిగిన పట్టుబడింది తెలుగువారు ఎక్కువగా కావడంతో, మన రాష్ట్ర పోలీసుల సైతం దీనిపై ఆరా తీస్తున్నారు. ఇలా ఒక్క కేసుతో ఎన్నో చిక్కు ముడులు వీడే అవకాశం కోసం నార్కోటిక్ పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పార్టీకి హాజరైన డ్రగ్ కన్స్యూమర్ల వివరాలు నార్కోటిక్ పోలీసుల చేతికి రానున్నాయి. దీంతోపాటు ఈ పార్టీకి డ్రగ్స్ సప్లై చేసిన పెద్దర్లపై సైతం హైదరాబాద్ నార్కోటిక్క్ పోలీసులు కన్నేసి ఉంచుతున్నారు.

జూన్ 12 నుంచి తెలంగాణలో

పాఠశాలలు ప్రారంభం

టిమీడియా, మే 25,హైదరాబాద్ : 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను తెలంగాణ విద్యాశాఖ విడుదల చేసింది. జూన్ 12 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు పున్నప్రారంభం 2025 ఏప్రిల్ 23 వరకు పాఠశాలల తరగతులు జరగనున్నాయి. అలాగే 2025 ఫిబ్రవరి 28 లోపు పదో తరగతి ప్రి ఫైనల్ పరీక్షలు పూర్తి. మార్చిలో పదో తరగతి పరీక్షలు, అలాగే అక్టోబర్ 2 నుంచి 14 వరకు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుంచి 27 వరకు క్రిస్మస్ సెలవులు, జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులను ప్రకటించింది. అలాగే పాఠశాలకు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4.45 వరకు, అప్పర్ ప్రైమరీ ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కాగా గత సంవత్సరం తో పోల్చుకుంటే ఈ సంవత్సరం క్రిస్మస్ సెలవులను ప్రభుత్వం భారీగా పెంచింది.

కేరళలో కుండపోత వాన

- 11మంది మృతి

టిమీడియా, మే 25,కేరళ : కేరళలో కుండపోత వాన కురుస్తోంది. గత రెండు రోజులుగా కేరళలో వానలు ముంచెత్తుతున్నాయి. దీంతో తిరువనంతపురం, కొచ్చి, త్రిస్సూర్, కోజికోడ్, ఎర్నాకులం, పతనంతిట్ట, అలప్పుజా, కొట్టాయం, ఇడుక్కి, పాలక్కాడ్, మలప్పురం, కోజికోడ్, వయనాడ్ సహా పలు ప్రధాన నగరాలు పూర్తిగా జలదిగ్బంధమయ్యాయి.

7 జిల్లాలకు ఎల్లో అలర్ట్

రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఏడు జిల్లాలకు శనివారం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తిరువనంతపురం, కొల్లాం, అలప్పుజా, ఎర్నాకులం, కోజికోడ్, కన్నూర్, కాసర్‌గోడ్ జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు ఇచ్చింది. ఈ జిల్లాల్లో 6 సెంటీమీటర్ల నుంచి 11 సెంటీమీటర్ల మధ్య వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

11 మరణాలు నమోదు : రెవెన్యూ మంత్రి కె.రాజన్

భారీ వర్షం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా కనీసం 11 మరణాలు నమోదైనట్లు రాష్ట్ర రెవెన్యూ మంత్రి కె.రాజన్ తెలిపారు. మే 9 నుంచి 23 వరకూ ఈ మరణాలు నమోదైనట్లు చెప్పారు. 11 మందిలో ఆరుగురు నీటిలో గల్లంతై మరణించగా.. క్వారీ ప్రమాదంలో ఇద్దరు, పిడుగుబాటుకు ఇద్దరు, ఇల్లు కూలి ఒకరు మరణించినట్లు వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నీటి ప్రవాహాలు, తీర ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

ధర్బార్ టీ ఫ్రాంచైస్ ప్రారంభోత్సవానికి హాజరైన జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, మే 25, వనపర్తి బ్యూరో : వనపర్తి పట్టణంలో చందాపూర్ గ్రామానికి చెందిన రవి ఏర్పాటు చేసిన ధర్బార్ టీ ఫ్రాంచైస్ ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .అనంతరం ప్రారంభించిన తరువాత వారికి అభినందించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, దేవుజ్య నాయక్, కోట్ల రవి, కోళ్ల వెంకటేష్, రాగి వేణు, నారాయణ, పద్మపరుశురాం,దివాకర్, మెంటేపల్లి రాములు,ఇర్షాద్, బాబా,ఎల్లయ్య,దాసరాజుల భాస్కర్, జానంపేట నాగరాజు,గడ్డం వినోద్, నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్, నవీన్, చరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సంతాపం తెలియచేసిన ఆదిత్యరెడ్డి

టీ మీడియా, మే 25, వనపర్తి బ్యూరో : వనపర్తి మండలం కిష్టగిరి గ్రామంలో మయిని వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఏఐపిసి స్టేట్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి వారి కుటుంబానికి సంతాపం తెలియచేయడం జరిగింది.అయన కుటుంబానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు అయన కుమారుడు జిల్లెల ఆదిత్య రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు 5000/- ఆర్థిక సహాయం అందించారు.పార్టీ అండగా ఉంటుందని జిల్లెల ఆదిత్య రెడ్డి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో యాపార్ల వెంకటయ్య, నక్క వెంకటయ్య, మిద్దెల లాలు తదితరులు పాల్గొన్నారు .

హనుమాన్ విగ్రహానికి పాలాభిషేకం

టీ,మీడియా, మే 25,ఆత్మకూర్ : మదనాపురం నడిబొడ్డున ప్రతిష్టించిన హనుమాన్ విగ్రహం,రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,పూజా కార్యక్రమం నిర్వహించిన, గోపాలకృష్ణ గురు స్వామి. వేదమంత్రాలతో, పాలాభిషేకం,జలాభిషేకం నిర్వహించి,ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, స్వామివారికి, గజమాల వేసి అలంకరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకోవడానికి, భక్తులు తండోపతండాలుగా తరలిరావడం విశేషం.

రేవ్ పార్టీ కేసు.. ఎమ్మెల్యే కాకాణి కారు స్టిక్కర్ వాడిన వ్యక్తి అరెస్టు

టిమీడియా, మే 25,బెంగళూరు: రేవ్ పార్టీ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చిన వారిని బెంగళూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. సినీ నటి హేమ, ఆషురాయ్ సహా 86 మందికి నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలోనే రేవ్ పార్టీ జరిగిన జీఆర్ ఫామ్‌హౌస్ యజమాని గోపాల్‌రెడ్డికి కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ఏ6గా ఉన్న గోపాల్ రెడ్డిని విచారణ అధికారి ఎదుట హాజరుకావాలని సీసీబీ నోటీసులు జారీ చేసింది.రేవ్ పార్టీ కేసుకు సంబంధించి విచారణలో భాగంగా ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి కారు స్టిక్కర్ ఎవరు వాడారనే దానిపై కూడా పోలీసులు దృష్టిసారించారు. ఈ క్రమంలోనే పూర్ణారెడ్డి అనే వ్యక్తి కాకాణి కారు స్టిక్కర్ వాడినట్లు పోలీసులు గుర్తించారు. రేవ్ పార్టీపై పోలీసుల దాడి సమయంలో ఫామ్‌హౌస్ నుంచి పూర్ణారెడ్డి పరారైనట్లు గుర్తించారు. నిన్న సాయంత్రం బెంగళూరు సీసీబీ పోలీసులు పూర్ణారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.

చార్‌ధామ్ యాత్ర..

16 రోజుల్లో 56 మంది మృతి



టిమీడియా, మే 25,హైదరాబాద్ : చార్‌ధామ్ యాత్రలో విషాదం చోటు చేసుకున్నది. యాత్ర ప్రారంభమైన 16 రోజులు 56 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో 50 ఏళ్లు పైబడిన 40 మంది ఉన్నారు. 47 మంది గుండెపోటు, పల్మనరీ ఎడెమా కారణంగా మరణించినట్లు అధికార వర్గాలు పేర్కొన్నారు. అత్యధికంగా కేదార్‌నాథ్ ధామ్ యాత్ర మార్గంలో ఇప్పటి వరకు గరిష్ఠంగా 27 మంది ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం సాయంత్రం నలుగురు గుండెపోటుతో మరణించారు. బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి సముద్రమట్టానికి ఎత్తున హిమాలయప్రాంతాల్లో ఉన్నాయి. చలితో పాటు ఆక్సిజన్ అందక శ్వాస తీసుకోవడంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. మే 10న మొదలైన చార్‌ధామ్ యాత్రలో 15 రోజుల్లో 52 మంది యాత్రికులు గుండెపోటు, పల్మనరీ ఎడెమా, అల్పోష్ణస్థితి (శరీర ఉష్ణోగ్రత తగ్గిన సమయంలో గుండెపోటు ఆగిపోవడం), తలకు బలమైన గాయాల కారణంగా మరణించారు. ఇప్పటి వరకు 56 మంది భక్తులు యాత్ర కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయారని గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే ధ్రువీకరించారు. మృతుల్లో అత్యధికంగా 60 సంవత్సరాలు పైబడిన వ్యక్తులే ఉన్నారని.. ఇందులో ఎక్కువగా గుండెపోటు బాధితులే ఎక్కువగా ఉన్నారన్నారు.

అక్రమ ప్రహరీను కూల్చిన అధికారులు

- సీఎంకు వినతిపై స్పందించిన అధికారులు

టిమీడియా, మే 25,(హైదరాబాద్) శామీర్ పేట్ : సెలబ్రిటీ రిసార్ట్స్ లోని విల్లా లకు వెళ్ళే రోడ్డును అనధికారికంగా గత ఏడాది నిర్మించారని, ఆరంజ్ బౌల్ వద్ద రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తొలగించి రహదారి వేయాలని చేసిన విజ్ఞప్తికి స్పందించిన సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టర్, డిపివో లతో పాటు పోలీసు అధికారులు స్పందించి గోడను జేసిబి తో తొలగించి స్థానికుల సమస్యను పరిష్కరించిన ఘటన శామీర్ పేట లో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గత ప్రభుత్వంలో కొంతమంది అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించి, తమ నివాసాలకు వెళ్లకుండా ఇబ్బందులకు గురిచేశారని సెలబ్రిటీ విల్లాల యజమానులు సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సిఎం ఆదేశాల మేరకు అధికారులు విచారణ చేసి అక్రమ గోడను కూల్చివేశారు. అంతే కాకుండా ప్రభుత్వ నిధులతో రోడ్డు కూడా నిర్మిస్తామని కూడా తెలపడం తో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్య ను పరిష్కరించడం లో సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ గొప్పదని వారికి ధన్యవాదాలు తెలిపారు.

అకాల వర్షానికి అతలాకుతలం..

- ఈదురు గాలులకు ఉద్యాన పంటల నష్టం

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

టిమీడియా, మే 25.అచ్చంపేట : అకాల వర్షానికి ఈదురు గాలులకు నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం లో రేకుల షెడ్లు, విద్యుత్ స్తంభాలు, పెద్ద పెద్ద వృక్షాలు , ఉద్యాన పంటలు నేలకూలాయి.అతలాకుతలం.. అయ్యింది. విదిగిన విద్యుత్ స్తంభాలను, వృక్షాలను సంఘటన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ పరిశీలించారు. మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో నిన్న సాయంత్రం భారీ ఈదురు గాలులు, వర్షం వలన గ్రామంలో భారీ వృక్షాలు విరిగిపడడం జరిగింది, విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. ఆగ్రామంలో జరిగిన ప్రమాద స్థలాన్ని ఎమ్మెల్యే సందర్శించి ప్రజలకు భరోసా ఉంటూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జరిగిన నష్టం నివారణ చర్యలపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే విద్యుత్ లైన్ల పునరుద్ధరణ, విరిగిపడిన చెట్లను తొలగించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రాయచోడి గ్రామంలో 2000 బొప్పాయి చెట్లు విరిగిపోయాయి అకాల వర్షాల దాటికి అచ్చంపేట, ఉప్పునూ%శీ%తల , చుట్టుపక్కల పరిసరాల గ్రామాల్లో చాలా ఇంటి పైకప్పులు ధ్వంసం అయ్యాయి. అకాల వర్షాలు దాటిని ఏటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే సూచించారు.

భక్తుల రద్దీతో కళకళలాడుతున్న మహానంది క్షేత్రం

టీ మీడియా,మే25, మహానంది: ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. తెల్లవారుజామునే పలు ప్రాంతాలకు చెందిన భక్తులే కాక, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు మహానందికి తరలివచ్చారు. కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం కుంకుమార్చన, పూజలు నిర్వహించుకున్నారు.స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. అనంతరం వినాయక, గరుడనంది,కోదండ రామాలయం ఆలయాలను సందర్శించారు.క్షేత్ర పరిసరాలు భక్తుల రద్దీతో కళకళలాడింది. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం నిర్విరామంగా కొనసాగింది.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ఘాటెక్కిన పచ్చిమిర్చి

-కిలో రూ. 200లు

-అదే దారిలో కొత్తిమీర కిలో రూ 200

టిమీడియా, మే 25,రామచంద్రపురం : వర్షాలు ప్రారంభమై రెండు రోజులు గడవక ముందే కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మొన్నటి వరకు కిలో రూ.30 నుండి40 ఉండే పచ్చిమిర్చి ఒకేసారి కిలో రూ 200 కు చేరింది. అదే బాటలో కొత్తిమీర మొన్నటి వరకు కిలో రూ.40 నుండి 50 మధ్య ఉండగా ప్రస్తుతం కిలో 200 అమ్ముతున్నారు. దీంతోపాటుగా బీరకాయలు కిలో వంద రూపాయలకు చేరగా, వంకాయలు బెండకాయలు కూడా కిలో 60 నుండి 80 రూపాయల మధ్య ధర పలుకుతుంది. ఒక్క ఉల్లిపాయలు టమాటాలు తప్ప మిగిలిన అన్ని సరుకులు ధరలు పెరిగాయి అల్లం, ధర కూడా సామాన్యులకు అందుబాటులో లేదు. వాటి వెంటే ఆకుకూరల ధరలు కూడా రోజురోజుకు పెరుగుతున్నాయి. బయట మార్కెట్ ధరలను అదుపు చేసే యంత్రాంగం ప్రభుత్వానికి లేకపోవడంతో ధరలు నియంత్రణ లేకుండా పోయింది రైతులు వద్ద తక్కువ ధరలకే కొంటున్న దళారులు అధిక మొత్తంలో లాభాలు వేసుకుని సామాన్యుల ముక్కుపిండి మరి అధిక ధరలు వసూలు చేస్తున్నారు. సామాన్యులకు అందుబాటులో లేని ధరలు వీలైనంత వరకు తగ్గించేందుకు అధికారులు కృషి చేయాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

మైసూర్ హొటల్‌లో మోడీ బస..

-సర్కారు బిల్లు చెల్లించాలంటూ హొటల్ నోటీసు

టిమీడియా, మే 25,మైసూర్ : ప్రధాని మోడీ హొటల్‌లో బస చేసి.. 80 లక్షల రూపాయల బిల్లు చెల్లించనందుకుగాను చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు మైసూర్ రాడిసన్ బ్లూ ప్లాజా హొటల్ యాజమాన్యం హెచ్చరించింది. వివరాల్లోకి వెళితే.. ప్రధాని మోడీ గతేడాది ఏప్రిల్ నెలలో నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్‌టిసిఎ), పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ (ఎంఓఇఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన 50 సంవత్సరాల 'ప్రాజెక్టు టైగర్' ఈవెంట్ మైసూర్‌లో జరిగింది. ఈ కార్యక్రమం ఏప్రిల్ 9 నుంచి 11 వరకు జరిగింది. ఈ ఈవెంట్‌ని ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్రమోడీ మైసూర్‌కి వచ్చి అక్కడ ఉన్న రాడిసన్ బ్లూ ప్లాజా హొటల్‌లో బస చేశారు. దీనికిగానూ రూ. 80.6 లక్షల రూపాయల బిల్ అయింది. కాని, ఈ బిల్స్‌ని హొటల్‌కి చెల్లించలేదు. ఈ బకాయిలను చెల్లించాలని కర్ణాటక ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (వైల్డ్ లైఫ్).. న్యూఢిల్లీ ఎన్‌టిసిఎ డప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కి లేఖ రాసింది. అయితే ఈ హొటల్ బకాయిలను కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని ఎన్‌టిసిఎ తిరిగి ఈ ఏడాది ఫిబ్రవరి 12న లేఖ రాసింది. బకాయిలు చెల్లించకపోవడంతో మరోసారి మార్చి 22 2024వ తేదీన ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ (పిసిసిఎఫ్) ప్రిన్సిపల్ సుభాష్ కె. మలే?డే ఎన్‌టిసిఎకు లేఖ రాశారు. సుభాష్ రాసిన లేఖకు సంబంధించి ఎన్‌టిసిఎ సమాధానం ఇవ్వలేదు. ఆ తర్వాత 'ఏడాది గడిచినా హొటల్‌లో బస చేసినందుకు బిల్లు చెల్లించలేదు' అని మే 21న ఈ హొటల్ ఫైనాన్స్ జనరల్ మేనేజర్ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చీఫ్ బసవరాజుకు లేఖ రాశారు. బకాయిలు సరైన సమయంలో చెల్లించనందుగాను 12.09 లక్షలు, మొత్తం డబ్బు సంవత్సరానికి 18 శాతం వడ్డీతో కలిపి చెల్లించాలని బ్లూ ప్లాజా యాజమాన్యం లేఖలో పేర్కొంది. ఈ బకాయిల్ని ఈ ఏడాది జూన్ 1వ తేదీ లోపు చెల్లించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హొటల్ యాజమాన్యం హెచ్చరించింది. అయితే ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిందన్న కారణంతో.. రాష్ట్ర ప్రభుత్వం ఈ హొటల్‌కి చెల్లించే బకాయిల్ని చెల్లించేందుకు తిరస్కరించిందని ఫారెస్ట్ చీఫ్ బసవరాజు అన్నారు.

తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు హాజరుకాలేకపోతున్న

-కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ

టిమీడియా, మే 25,ఢిల్లీ:జూన్ 2న నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీని సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ ముఖ్య నేతలు ఆహ్వానించారు. అయితే, జూన్ 2 వేడుకలకు రావడం లేదని తెలంగాణ నేతలకు సోనియాగాంధీ కార్యాలయం సమాచారం ఇచ్చింది. ఈ వేడుకలకు తన సందేశాన్ని పంపనున్నారు సోనియా గాంధీ. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సోనియా గాంధీ వస్తారని కాంగ్రెస్ నేతలు భావించారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఇప్పటికే సీఈసీ షరతులతో కూడిన అనుమతులు ఇచ్చింది. సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు నిర్వహించేందుకు సర్కారు ఏర్పాట్లు చేస్తోంది.ఆ రోజున ముందుగా రేవంత్ రెడ్డి నాంపల్లిలోని గన్‌పార్క్‌ను సందర్శిస్తారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తారు. ఆ రోజున పార్కింగ్ స్థలం, ట్రాఫిక్ రూట్ మ్యాప్? ను పోలీసులు సిద్ధం చేస్తున్నారు.ఈసీ ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడంతో అందుకు తగ్గ ఏర్పాట్లపై అధికారులు మునిగారు. వేడుకకు వచ్చేవారు ఎండకు గురికాకుండా షామియానాలు ఏర్పాటు చేయనున్నారు. పండుగ వాతావరణాన్ని తలపించేట్లు కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు.

ఆరోగ్య శ్రీ సేవలపై ముగిసిన భేటీ

-పెండింగ్ నిధుల విడుదలపై సీఎస్ హామీ
-సేవలు పునఃప్రారంభం ..

టిమీడియా, మే 25,అమరావతి:మూడో రోజు కూడా ఏపీలో ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయ్యాయి. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. నెట్‌వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యాలు స్ట్రైక్ కంటిన్యూ చేయడంతో మూడో రోజూ సేవలు నిలిచిపోయాయి. దీంతో నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని కలిశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడదల చేయాలని కోరారు. హాస్పిటల్స్ నిర్వహణ ఖర్చులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని సీఎస్‌కు వివరించారు డాక్టర్ రమేష్. పెండింగ్ నిధుల విడుదలపై సీఎస్ హామీ ఇచ్చినట్లు తెలిపారు డాక్టర్ రమేష్. అన్ని ఆస్పత్రుల యాజమాన్యాలతో భేటీ అయిన తర్వాత తమ నిర్ణయాన్ని తెలియజేస్తామన్నారాయన. మరోవైపు ఆరోగ్యశ్రీ సీఈవో కూడా కీలక ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని నెట్‌వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యాలను కోరామన్నారు. వారి దానికి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మొత్తంగా సీఎస్ జవహర్‌రెడ్డి హామీతో నెట్‌వర్క్ హాస్పిటల్స్ ప్రతినిధులు కాస్త కన్విన్స్ అయ్యినట్లు తెలుస్తోంది. ఆరోగ్యశ్రీ సేవల పునరుద్ధరణపై ఇవాళో, రేపో కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే ఆరోగ్య శ్రీ సేవలు అమలు చేయడం కోసం ప్రభుత్వం బకాయిలు చెల్లించలేదని నెట్ వర్క్ హాస్పిటల్ అసోసియేషన్ బంద్ కు పిలుపునిచ్చింది. దీనిపై గతంలో ఈసీ స్పందించింది. ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తే ఆయా ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. దీంతో ప్రస్తుతం సేవలు తీసుకుని చికిత్స పొందుతూ ఉన్న వారిని మినహాయించాయి ఆసుపత్రులు. కొత్తగా వచ్చే వారికి సేవలు అందుబాటులో ఉండవని తెలిపింది. దీంతో సీఎస్ నెట్ వర్క్ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రెసిడెంట్ ను ఈరోజు భేటీ అయి సుదీర్ఘంగా చర్చించారు. దీనిపై వెలువడే నిర్ణయం కోసం చాలా మంది చికిత్స తీసుకునే వారిలో ఉత్కంఠ నెలకొంది. అలాగే కొత్తగా సేవలను వినియోగించుకునే వారు కూడా ఒక స్పష్టమైన సమాచారం కోసం ఎదురు చేస్తున్నారు.

దేశవ్యాప్తంగా ముగిసిన 6వదశ పోలింగ్..

-ఏడో దశపై నేతల ప్రత్యేక దృష్టి



టిమీడియా, మే 25,ఢిల్లీ:లోక్‌సభ ఎన్నికల్లో ఆరో దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు 58 శాతం పోలింగ్ నమోదయినట్లు తెలిపారు ఎన్నికల అధికారులు. దేశవ్యాప్తంగా ఈ దశలో 58 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. దేశరాజధాని ఢిల్లీలో సాయంత్రం 5 గంటల వరకు 54 శాతం పోలింగ్ నమోదయ్యింది. 2019 ఎన్నికల్లో ఢిల్లీలో 60 శాతానికిపైగా పోలింగ్ నమోదు కాగా ఈసారి తగ్గే అవకాశం కన్పిస్తోంది. ఢిల్లీలో ఎండ తీవ్రత కారణంగా ఓటింగ్ శాతం తగ్గినట్టు అధికారులు చెబుతున్నారు. బెంగాల్‌లో మాత్రం ఈసారి కూడా పెద్ద ఎత్తున పోలింగ్ శాతం నమోదయ్యింది. సాయంత్రం 5 గంటల వరకు 78 శాతం పోలింగ్ నమోదయ్యిందని తెలిపారు ఎన్నికల అధికారులు. అయితే పోలింగ్ సందర్భంగా పలు చోట్లు టీఎంసీ, బీజేపీ కార్యకర్తలకు మధ్య వాగ్వాదంతోపాటు ఘర్షణ వాతావరణం చెలరేగింది. వీటిని పోలీసులు సర్దుమణిగించే ప్రయత్నం చేశారు. ఎక్కడా హింసాత్మక ఘటనలు చోటు చేసుకోలేదు. అలాగే ఉత్తరప్రదేశ్‌లో సాయంత్రం 5 గంటల వరకు కేవలం 52 శాతం పోలింగ్ నమోదు కావడం ఈసీ అధికారులను నిరాశపర్చింది. జరిగిన పోలింగ్?తో మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 486 స్థానాల్లో ఎన్నికలు పూర్తవుతాయి. హర్యానా, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్‌లలో కూడా నేటితో పోలింగ్ పూర్తవుతుంది. ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీహార్, బెంగాల్‌లో ఎనిమిది పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ ప్రక్రియ జరిగింది. అలాగే ఢిల్లీలో ఏడు, హర్యానాలో 10, జార?ండ్‌లో నాలుగు, ఉత్తరప్రదేశ్‌లో 14 స్థానాల్లో పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటకు ముగిసింది. జమ్మూ %-% కాశ్మీర్‌లోని చివరి పార్లమెంట్ స్థానంతోపాటు అనంత్‌నాగ్-రాజౌరిలో పోలింగ్‌ను మూడో దశ నుంచి ఆరో దశకు మార్చడంతో ఇక్కడ కూడా సజావుగా పోలింగ్ నడిచింది. ఇప్పటి వరకు 6 దశల పోలింగ్ కు సంబంధించి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఇక మొత్తం ఏడు దశల్లో దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మే 25న ఆరవ దశ పోలింగ్ పూర్తి అయింది. చివరి దశ పోలింగ్ కోసం రేపటి నుంచి అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలతో పాటు పలు రాష్ట్రాల ముఖ్య నేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. ఏడవ దశ పోలింగ్ ప్రక్రియ జూన్ 1న జరగనుంది. మొత్తం దేశంలో 543 పార్లమెంట్ స్థానాలకు గానూ నేటికి 486 స్థానాల్లో పోలింగ్ పూర్తైంది. మిగిలిన 57 స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగనుంది. ఏడోదశ పోలింగ్ అనంతరం జూన్ 4న ఫలితాలు విడుదల అవుతాయి.

భార్య, పిల్లలతో కలిసి ఓటేసిన ఢిల్లీ ముఖ్యమంత్రి

టి మీడియా, మే 25,ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన తన ఓటు వేశారు. కేజ్రీవాల్ తన భార్య, కుమార్తె, కుమారుడు, తండ్రిలో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చి.తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ బయటకు వచ్చి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం బ్రతికి ఉండాలంటే సరైన పార్టీని గెలిపించాలని కోరారు. ప్రజలను మోసం చేసే వారికి తగిన బుద్ధి చెప్పాలని కేజ్రీవాల్ పేర్కొన్నారు., ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలుకు వెళ్లిన తర్వాత ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా చాలా కాలంగా విదేశాల్లో ఉండడంతో ఆమ్ ఆద్మీ పార్టీతో ఆయన సంబంధాలు, భవిష్యత్తుపై పలు ఊహాగానాలు వస్తున్నాయి. దీనిపై ఎదురైన ప్రశ్నలకు కేజ్రీవాల్ సమాధానమిచ్చారు. ఇది పార్టీ అంతర్గత వ్యవహారమని బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎవరు మౌనంగా ఉండిపోయారో, విదేశాల్లో ఉండిపోయారో తమ పార్టీ విషయం.., దాన్ని తొందరగానే పరిష్కరిస్తానని చెప్పారు. తమ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలను రాజీనామా చేయమని కోరడాన్ని కేజ్రీవాల్ ఖండించారు. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన కేజ్రీవాల్ సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఢిల్లీలోని ఏడు పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవాలనే పట్టుదలతో కేజ్రీవాల్ ఉన్నారు.

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

ఉపాధి హామీపై బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం

టీ.మీడియా, మే25, ఆత్మకూరు: మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష %డ% కార్యదర్శులు మేకల ఆంజనేయులు,ఎస్ రాజు, మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన, పది సంవత్సరాలలో ఉపాధి హామీ చట్టంపై పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,ప్రతి సంవత్సరం ఈ పథకానికి తక్కువ నిధులు కేటాయిస్తూ, చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, అన్నారు. కూలీల కు కనీస సౌకర్యాలు, అయినటువంటి మెడికల్ కిట్లు,పలుగు,పార ఇవ్వలేని స్థితికి వెళ్లిందని, మెట్లు,నాచర్ల సమస్యలు పరిష్కరించాలని, సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఈ చట్టాన్ని వ్యవసాయ కూలీలు, పేదలంతా రక్షించుకోవాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్,జిల్లా కమిటీ సభ్యులు దేవాన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలికి వైద్యం కరువు



టీ మీడియా, మే 25, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన నత్తి మార్తమ్మ భర్త నత్తి శ్రీనివాసులు శనివారం ఉపాధి హామీ పనిలో భాగంగా మద్దిగట్ల చెరువులో పూడిక మట్టి ట్రాక్టర్ లోడింగ్ లో పనిచేస్తు ప్రమాదవశాత్తు కుడి కాలు విరిగింది. జిల్లా కార్మిక శాఖ అధికారులు స్పందించి వారికి కార్మిక శాఖ నుండి ఆర్థిక సహాయం అందించాలి. ప్రజా పాలన ఇది అని ప్రభుత్వం చెబుతుంది. వనపర్తి జిల్లా ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ కావడం జరిగింది. కనీస వసతి రోగులకు అవసరమయ్యే మెడికల్ సామాగ్రిని ఇది మా దగ్గర లేదు అని చెప్పి బయట ప్రవేట్ మెడికల్ షాపుల్లో తీసుకొని రమ్మని డాక్టర్స్ ప్రిసెప్షన్ చిట్టి రాసి ఇస్తున్నారు. ప్రైవేట్ మెడికల్ సిబ్బంది వారు ప్రజలను దోపిడీ చేస్తున్నారు. ప్రతి నెల జిల్లా ఆసుపత్రి మెయింటెనెన్స్ ఎంత ఖర్చు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా ప్రజలకు లెక్కలతో కూడిన సమాధానాలు తెలియజేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు నత్తి సుధాకర్ మహారాజ్ విజ్ఞప్తి చేశారు.

ప్రేమించాడు.. ప్రాణమన్నాడు.. కోరిక తీర్చుకున్నాక

-ఇంటి ఎదుట ప్రియురాలు ధర్నా

టి మీడియా,మే 25, వరంగల్ : ప్రేమించడం.. హీరోయిజం అనుకోవడం.. పెళ్లి మాటెత్తగానే సైడయిపోవడమే.. తాజాగా ఇలాంటి ఘటననే ఒకటి తెలంగాణలో వెలుగుచూసింది. ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఇప్పుడు ముఖం చాటేశాడు. కలిసి తిరిగి, సహజీవనం చేసిన రోజులు మరిచిపోయాడు. పెళ్ళి మాట ఎత్తేసరికి మాయమైపోయాడు. దీంతో చేసేదీ లేక ఓ ప్రియురాలు అతడి ఇంటి ఎదుట ధర్నాకు దిగింది. వరంగల్ జిల్లాలో జరిగిందీ ఘటన.నీటా టెక్స్‌టైల్స్ యజమాని గోవిందరాజ్ పాలకుర్తికి చెందిన ఓ మహిళను ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడు. మూడు సంవత్సరాలుగా కలిసి ఉండి రెండు సార్లు అబార్షన్ కూడా చేయించాడని వాపోయింది బాధిత మహిళ. పెళ్లి చేసుకోమంటే ముఖం చాటేయడంలో ప్రియుడి ఇంటి ముందు ధర్నాకు దిగింది. గతంలోనూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పోలీసులు స్పందించి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది.శుక్రవారం మే 24వ తేదీ రాత్రి నుండి ప్రియుడి ఇంటి ముందు బైఠాయించి నిరసన తెలిపింది అమ్మాయి. దీంతో ఇంటికి తాళం వేసుకుని బయటికి వెళ్లిపోయిన గోవిందరాజ్ కుటుంబం. అమె మహిళా సంఘాలు అండగా నిలవడంతో న్యాయ పోరాటానికి సిద్ధమైంది. తనకు న్యాయం జరిగే వరకు కదిలేదీ లేదని తేల్చి చెప్పింది బాధితురాలు.

రోడ్డు ప్రమాదాలపై శ్రద్ధ లేని హెచ్ కె ఆర్ యాజమాన్యం

ఎన్టిపిసి లో బిజెపి నాయకుల నిరసన

టీ మీడియా,మే 25,గోదావరిఖని : నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద బిజెపి రామగుండం నియోజకవర్గం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం నాయకులు నిరసన చేపట్టారు.వెంటనే హెచ్ కె ఆర్ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం నియోజకవర్గం కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
T MEDIA
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy,
Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను

టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం)కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

తమ వివరాలు :

పేరు :.....

ప్రస్తుత నివాసం :.....చదువు :.....

సెల్ నెంబర్ :.....